శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ ప్రారంభించిన మంత్రి కాకాణి



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త** మండలంలోని నరకూరు రిషి గ్రాండ్ కళ్యాణ మండపంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ విజయ డెయిరి ఛైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, తలమంచి సురేంద్రబాబు, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, మండపం సర్పంచ్ కాల్తీరెడ్డి, సుబ్రహ్మణ్యం, సీడీపీఓ హెనా సుజన్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమర్ధవంతమైన నాయకత్వం, ప్రణాళికతోనే విజయవంతం



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 2, ప్రభాతవార్త** సమర్ధవంతమైన నాయకత్వం పటిష్టమైన ప్రణాళిక ఉంటే ఏ కార్యక్రమమైనా సులభంగా విజయవంతంగా చేయవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పేర్కొన్నారు. గత నెల 29వ తేదీ ప్రారంభమైన బారాషాహీద్ దర్గా స్వర్ణాల చెరువు రొట్టెల పండుగ బుధవారం నాటికి విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముగింపు విజయోత్సవ సభలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పాల్గొని మాట్లాడుతూ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి 20 రోజులు ముందుగానే అధికారులతో సమావేశమై రొట్టెల పండుగలో ఏ ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతిష్ఠమైన చర్యలు చేపట్టమని చెప్పడం జరిగిందన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ సారథ్యంలో తమతో పాటు మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్ కలిసి ప్రత్యేక అధికార సిబ్బంది బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చడం జరిగిందన్నారు. ప్రధానంగా పోలీసు నగర పాలక సంస్థ విద్యుత్ తదితర శాఖల సమన్వయంతో పనిచేయడం వల్లే రొట్టెల పండుగ విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. తాను 20 ఏళ్ల క్రితం కుంభమేళ చూశానని, ఇప్పుడు తాను స్వయంగా ప్రతిష్ఠాత్మకమైన రొట్టెల పండుగను కలెక్టర్ సారథ్యంలో నిర్వహించే భాగ్యం తనకు కలిగినందుకు గర్వపడుతున్నామని అన్నారు. గత ఏడాది రొట్టెల పండుగకు ముందుకు ఇక్కడ బాధ్యతలు చేపట్టడం జరిగిందని, తన కుమారుడిని నగర పాలక సంస్థ కళాశాలలో చేర్పించడం రొట్టెల పండుగలో కుటుంబ సమేతంగా పాల్గొని విద్యా రొట్టిని తినిపించడం జరిగిందని, అనంతరం జరిగిన ఎంసెట్ ఫలితాల్లో మంచి ర్యాంకుతో ఇంజనీరింగ్ సీటు చేజిక్కించుకున్నాడని, ఇది ఒక అనుభూతి అని పేర్కొన్నారు. గతంలో నెల్లూరుగా రొట్టెల పండుగ గురించి ప్రతికల్లో చదవడం టీవీల్లో చూడటం తప్ప స్వయంగా పాల్గొన్న అనుభూతి లేదని, ఏడాది అనుభూతి తనకు కలగడం ఒక వరంగా భావిస్తున్నానని చెప్పారు. నెల్లూరు గత నెల 29వ తేదీ నుంచి ఈనెల 2వ తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా జరిగిన నెల్లూరు రొట్టెల పండుగ పూర్తి స్థాయిలో సూపర్‌సక్సెస్ అయిందని, లక్షలాది మంది దేశ వ్యాప్తంగా భక్తులు బారాషాహీద్ దర్గాకు విచ్చేసి పవిత్ర గంధ మహోత్సవంలో పాల్గొన్నారన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన నెల్లూరు రొట్టెల పండుగ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని శాఖలు కలిసి సమన్వయంతో విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం దర్గా ప్రాంగణంలో పర్యాటక సంస్థ కార్యాలయ ఆవరణలో రొట్టెల పండుగ ముగింపు సభలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రొట్టెల పండుగ పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు కృష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మెమోంటోలను ప్రశంసా పత్రాలను అందించారు. కరోనా అనంతరం తొలిసారిగా చేపట్టిన రొట్టెల పండుగ గంధమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, సిబ్బందికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**విడవలూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త** పుల్లాన్ కంపెనీలో రికవరి ఏజెంట్‌గా పనిచేస్తున్న మట్టరి యలమందు(31) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మృతి చెందిన వ్యక్తి గుంటూరు జిల్లా రేపల్లె గ్రామ వాసిగా గుర్తించారు. నెల్లూరు నుంచి రామతీర్థంకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు దండిగుంట గ్రామానికి వెళ్లే సమయంలో ఎదురుగా వస్తున్న ప్రైవేటు కంపెనీ ఏజెంట్ ను బస్సు ఢీకొట్టింది. దీంతో క్షతగాత్రుడిని స్థానికులు హుటాహుటీగా సంఘటన 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

# ఐఎంఐ గోడపత్రికను ఆవిష్కరించిన డీఎంహెచ్ఓ




**నెల్లూరు ఆగష్టు 2, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0, నేషనల్ డీ వార్మింగ్ డేలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారుల సమావేశం పెంచలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7నుంచి 12వరకు జిల్లాలో ఐఎంఐ 5.0 జరిగే టీకాల కార్యక్రమంలో 0-5 ఏళ్ళలోపు పిల్లలకు, గర్భిణీలకు నిర్ధేశిత టీకాలు వేసి వారికి రక్షణ కల్పించాలన్నారు. మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నిర్మూలించాలని, హైరిస్క్ ఏరియాల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచి నూరు శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. డ్రాప్ అవుట్‌లు, లెఫ్ట్ అవుట్‌లు లేకుండా సంబంధిత శాఖల సమన్వయంతో ఐఎంఐ 5.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఆగష్టు నెల 10 నుంచి 2నుండి 19ఏళ్ళలోపు పిల్లలందరికి ఆల్‌బెన్‌డజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత నమిలి మింగించాలన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఐఒ డాక్టర్ సెలీనాకుమారి, డాక్టర్ సుధీర్‌కుమార్, డెమో శ్రీనివాసరావు, డాక్టర్ సునీల్, ఎంఓ కె సహన, ఎస్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ 20 లక్షల నుంచి రూ1కోటి వరకు రుణం

**వలేటివారిపాలెం ఆగష్టు 2, ప్రభాతవార్త** సన్నజీవాల పెంపకంద్వారా జీవనోపాధి చేపట్టే ఔత్సాహికులుకు రూ.20లక్షల నుంచి రూ.1కోటి సబ్సిడితో కూడిన రుణసదుపాయం నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ వారి సహకారంతో పొందే అవకాశం ఉందని కందుకూరు డివిజన్‌ల పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా॥ సిహెచ్ విఎస్ చంద్రశేఖర్‌రావు తెలిపారు.సహాయ సంచాలకులు డా॥ కె.వి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.వలేటివారిపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఒ ంగోలు ఉపసంచాలకులు డా॥కాలేషాలు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.లింగసముద్రం వలేటివారిపాలెం మండలాలకు చెందిన పలువురు పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నజీవాల పెంపకం వలన కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ సహకారం వివరించారు.ఈ కార్యక్రమంలో రెండు మండలాల వైద్యసిబ్బందితోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

**లేగదూడల ప్రదర్శన:** స్థానిక పశువైద్యశాల ఆవరణలో సహాయసంచాలకులు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో వలేటివారిపాలెం లింగసముద్రం మండలాలకు చెందిన 35 లేగదూడల పాల్గొన్నాయి.ఇందులో మేలు జాతి దూడలను గుర్తించి విజేతలుగా ప్రకటించారు.ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులకు ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్‌ల పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా॥ సిహెచ్ విఎస్ చంద్రశేఖర్‌రావపశువైద్యులు,ఒ ంగోలు ఉపసంచాలకులు డా॥కాలేషా, పశువైద్యులు డా॥ శ్రీకాంత్, డా॥ వంశీ,డా॥కామేశ్వరరావు, డా॥ సుబ్రహ్మణ్యం, డా॥ శ్రీకాంత్ , సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి గరుడ సేవ మహోత్సవం



**బిట్రగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త** బోగోలుమండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ వారి పౌర్ణమి గరుడ సేవ మహో త్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి స్వర్గీ య అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బ చ్చు కృష్ణకు మార్ దంపతులు ఉభయకర్త లుగా వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో ఎ.రాధా కృష్ణలు పాల్గొన్నారు. ఈ గరుడ సేవ ఉత్సవంలో శ్రీవారిని భక్తులు,బోగోలులోని షిర్డీ సాయిబాబా మందిర సేవకులు పెద్దసంఖ్యలో దర్శించుకొని తరించారు.

# సమిష్టికృషితో విజయవంతంగా ముగిసిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ





**నెల్లూరుటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అధికారిక రాష్ట్ర పండుగ అయిన నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ అధికారికంగా గత నెల 29వ తేదీన ప్రారంభమై బుధవారం అన్ని శాఖల అధికారుల సమిష్టికృషితో విజయవంతంగా ముగిసింది. బుధవారం రొట్టెల పండుగలో చివరి రోజు దర్గాలో భక్తులు ప్రశాంతంగా దర్గాలో దర్శనం, స్వర్ణాల చెరువులో రొట్టెల మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ దిశానిర్దేశంలో అలుపెరగక శ్రమించి అధికార యంత్రాంగం ప్రణాళిక మేరకు శాఖలను విడగొట్టి విధులు అప్ప గించడంతో సత్ఫలితాలు వచ్చాయి. ఇందులో అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయడంతో భక్తులందరూ అన్ని చోట్ల ఏర్పాట్ల విషయంలో సంతృప్తి వ్యక్తం చేయడంతో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజ యవంతం అయింది. అధికారులు చేప ట్టిన రొట్టెల పండుగ ఏర్పాట్లు ఘ నంగా ఉండడంతో అందరితో ప్రశం సలు అందుకున్నారు. అన్నింటా భక్తుల సంతృప్తే ఈ పండుగలో ప్రధా నాంశంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య విభాగానికి అధికంగా భక్తుల నుంచి విశేషంగా ప్రశంసలు అందుకున్నారు.



# అధికారులు, స్థానిక నేతలతో మంత్రి కాకాణి సమీక్షా సమావేశం



తోటపల్లిగూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం మండలంలోని నరుకూరురుషి గ్రాండ్ కళ్యాణ మండపంలో మండల స్థాయి అధికారులు, స్థానిక నేతలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన స్థానిక నేతలు, రైతులు వారి వారి సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఆయా సమస్యలపై అధికారులతో మంత్రి సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్యలను వాటి పరిష్కార మార్గానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష సర్వే ద్వారా మండలంలో 11 రకాల సేవలను అందించామన్నారు. ఈ సర్వే విజయ వంతం చేయడంలో సచివాలయ సిబ్బంది, ఉద్యో గులను అభినందించారు. ఎంపీపీ ఉప్పల స్వర్ణ లత, సీనియర్ వైకాపా నాయకులు చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, కావల్‌రెడ్డి రవీంద్రారెడ్డి, కావల్‌రెడ్డి రంగారెడ్డి, మారంరెడ్డి చిన్న బుజ్జిరెడ్డి, కోడూరు బీట్ వన్ పంచాయతీ సభ్యులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, కోడూరు మాజీ ఉపసర్పంచ్ దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, పెమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ హమీద్, ఎంపీడీఓ హేమలత, ఏపీఎం శైలజ, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంతో వైఎస్సార్ సంపూర్ణ

**నెల్లూరు అర్బన్, ఆగష్టు 2, ప్రభాతవార్త** వైఎ స్సా ర్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా గర్భవ తు లకు, బాలింతలకు, పిల్లలకు అందజేస్తున్న పౌష్టికా హారాన్ని కిట్ల రూపంలో వారి ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చు ట్టిందని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ తెలిపారు. మహిళాభివృద్ధి, శివు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ ప్రారంభించి, గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహార కిట్లను అంద జేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ కూర్మ నాథ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని కిట్ల రూపంలో గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు వారి ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమాన్ని




రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని 2,934 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు వారి ఇంటి ఇద్దకే అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం అమలు వలన 27,936 మంది గర్భవతులు, బాలింతలు, 71,609 మంది పిల్లలకు లబ్ధి చేకూరనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు. నెలలో రెండు విడతల్లో లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేయడం జరుగుతుం దని, మొదటి విడతలో మూడు కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, అరకేజీ ఆయిల్, 13కోడి గుడ్లను, 2.5 లీటర్ల పాలు అందజేయడం జరుగుతుందన్నారు. రెండో విడతల 2 కేజీల రాగి పిండి, 1 కేజీ అటుకులు, పావుకేజీ వంతున బెల్లం, వేరుశనగ చిక్కీలు, ఎండు కర్జూరం, 2.5 లీటర్ల పాలు, 12 కోడిగుడ్లను అందజేయనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ వివరించారు. ఈ కిట్లను ముఖ గుర్తింపు పొందిన అటెండెన్స్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేన సుజన, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, లబ్ధిదారులు గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అవినీతిని బయట పెడతా- రచ్చబండలో సోమిరెడ్డి



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 2,ప్రభాతవార్త** మండలంలో వెంకన్నపాలెం గ్రామంలో బుధవారం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మొదటి రోజు రచ్చబం డ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. వెంకన్నపాలెం శివాలయం మత్స్యకారపాలెం, రామాయపాలెం, స్థానిక హరిజనవాడలోని చెన్నకేశవస్వామి ఆలయంలో, దైవ దర్శనం చేసుకు న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మహిళలు తమ తమ సమస్యలను మాజీ మంత్రికి ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని, గతంలో ఎవరు చేయని విధంగా టీడీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు పెడుతూ అరాచక పాలన సాగిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో మంత్రికి నిద్ర పట్టడం లేదన్నారు. పాదయాత్రకు వచ్చిన వారిపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ ఇళ్లను బంకులను ధ్వంసం చేయిస్తున్నారని వాపోయారు. జిల్లాలో ఎంతో మంది నేతలు మంత్రులుగా ఉన్నప్పటికీ ఇటువంటి పాలకుని ఇంత వరకు ఎవరు చూడలేదన్నారు. మంత్రి దుర్మార్గాలను నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో బహిర్గతం చేస్తానని, గతంలో తమ ప్రభుత్వం చేసిన పాలన, ప్రస్తుతం జరుగుతున్న పాలనపై రచ్చబండలో బయటపెడతామని ఘాటుగా హెచ్చరించారు. మాజీ మంత్రికి వెంకన్నపాలెం పంచాయతీలో స్థానిక మహిళలు మత్స్యకార నేతలు ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొమ్మ సురేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కోణతం రఘుబాబు, వీరబోయిన గంగాధర్, ఆవుల మునిరత్నం, చింత సీతారామయ్య, ఊటుకూరు అవినాష్, ఊటుకూరు శ్రీనివాసులు, బైనబోయిన శ్రీనివాసులు, స్టేట్ మైనార్టీ నాయకులు షేక్ అబూబకర్, స్థానిక మత్స్యకార గ్రామాల ప్రతినిధులు, కార్యకర్తలు, వెంకటాచలం, మనుబోలు మండల టీడీపీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు



**సంగం ఆగష్టు 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని వెంకటగిరి నియోజకర్గ సయన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన సైదాపురం పంచాయితీ పరిధిలోని కమ్మువారిపల్లి, సైదాపురంలో మంగళవారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా కమ్మువారిపల్లి గ్రామంలోవైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహార కిట్లు వారి ఇంటివద్దకే పంపిణి చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన ప్రతి ఇంటికి వెళుతు ఆయా కుటుంబసభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటు ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమపథకాలు గురించి వివరిస్తు బుక్లేటు లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు.జగనన్న సురక్ష సర్వేద్వారా ఎంతో మంది ప్రజలకు వివిధ రకాల సమస్యలు పరిష్కారమైయ్యాని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహార పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుటి్టందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్,ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వ ర్లు,తహసిల్దారు ఎన్ శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ,జడ్పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య,ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, ప్రజాప్రతినిదులు పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ

**సైదాపురం ఆగష్టు 2 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్ర బాబునాయుడు ప్రకటించి మిని మ్యానిపెస్టోలో మహిళ భవిష్యత్తుకు గ్యారెంటీ అని వెంకటగిరి నియోజకర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కౌసల్యమ్మ తెలిపారు. మండల పరిధిలోని



వేములచేడు ఎస్‌సి కాలనీలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా మోహన్ కృష్ణారెడ్డి తెలుగు రైతు మండలాధ్యక్షులు కె.పి రాజుఆధ్వర్యంలో మంగళవారం మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కౌసల్యమ్మ మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షలు నారాచంద్రబాబునాయుడు మహిళలకోసం మహాశక్తి కార్యక్రమం ద్వారా తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఆడబిడ్డ నిధి ,దీపం, మహిళలకు ఉచిత బస్సులు వంటి పథకాలు మ్యానిపెస్టులో ప్రవేశపెట్టడం జరిగిందని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారాచ ంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాద్యాక్షులు సుబ్రమణ్యంరాజు, నాయకులు సురేంద్ర, రాజశేఖర్‌రాజు, రమేష్‌బాబు, కిరణ్‌కుమార్ యాదవ్, తోటా శ్రీనివాసులురెడ్డి, పవన్, శ్రీనివాసులునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ ఆహారం కిట్లు పంపిణి

**కలువాయి ఆగష్టు 2 ప్రభాత వార్త**: మండలంలోని స్త్రీశిశు సంక్షేమశాఖ పరిధిలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు జడ్‌పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా కుల్లూరు సెక్టార్ పరిధిలోని తోపుగుంట ఎస్‌సి సెంటర్ నం



దు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జగనన్న సంపూర్ణ పోషణ ఆహారం కిట్లను జడ్‌పిటిసి చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్బంగా అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు సంపూర్ణ పోషణ ఆహారం కిట్లు ఇకపై బాలింతలకు, గర్బిణీలకు ఇండ్లవద్దకు తీసుకొని వెళ్లి ఇవ్వాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ముందు చూపుతోనే చేస్తారని ఆయన పేర్కున్నారు. అనంతరం విద్యార్దులకు దాతలు హరికృష్ణా, శ్రీహర్షి, మమూడురు కృష్ణా, అందించిన బ్యాగులు, విద్యాసామాగ్రిని చిన్నారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ నాపానిఖిల్, ఎంఇఒ బాలకృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ పద్మ, రాజేశ్వరమ్మ, నాయకులు, నాపా రాఘవేంద్ర, అంగన్ వాడీ టీచర్లు, మహిళా పోలీసు, ఎఎన్‌ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బిసి బాలుర హాస్టల్ 2కు చెత్త బుట్టలు, వాటర్ డ్రమ్ములు వితరణ

**కావలి, ఆగష్టు 2 ప్రభాతవార్త** కావలి పట్టణం నార్తు జనతాపేటలోని బిసి బాలుర హాస్టల్ 2లో టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చెత్తబుట్టలు, వాటర్ డ్రమ్ములు వితరణ చేశారు. ఈ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు స్వీయ నిధులతో ఈ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ అసిస్టెంట్ బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుధాకర్, హాస్టల్ 2 వెల్ఫేర్ ఆఫీసర్ బండికోటి చలపతిరావు, ఆర్యవైశ్య అన్నదాన ట్రస్ట్ వైస్ చైర్మన్ బి.వెంకటేశ్వరరావు, టివిఎస్ ట్రస్ట్ కార్యదర్శి గాదిరెడ్డి హర్‌నాథ్, జాగో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.కె.జమీర్‌బాషా, ట్రస్ట్ సభ్యులు శివయ్య, గాదిరెడ్డి మురళీకృష్ణ, అమిరిశెట్టి హజరత్తయ్య, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10 న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** పంచాయితీల అభివృద్ధి గ్రామ సర్వరాజ్యం, సర్పంచ్‌ల హక్కు ల కొరకు ఈనెల 10 వతేది నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ సర్కార్ కేంద్ర



ప్రభుత్వం 14,15 ఆర్ధిక సంఘం నిధులను పంచాయితీలకు వందల కోట్లు విడుదల చేసింది, ఆ నిధులను జగన్ దారి మల్లించి పెన్షన్లకు వాడుకుంటున్నారని అని చెప్పారు. ఆప్రజాస్వామ్యక జగన్ సర్కార్ నిర్ణయాలను వ్యతిరేఖిస్తు సర్పంచ్‌ల హక్కుల సాధన కొరకు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ల నరిసింహులు, బుచ్చి మున్సిఫల్ ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాసతేజా, ఎస్‌మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు ఈగా శ్రీనివాసులు, నరాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్బిణీలకు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ

**కొండాపురం, ఆగష్టు 2 ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని సాయిపేట సచివాలయంలో గర్బిణీ మహిళలకు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్‌ను బుధవారం పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షకీలా మాట్లాడుతూ ఈ నెల 1వ తేది నుంచి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయన్నారు. అందులో భాగంగా గర్బిణీలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో గర్బిణీలకు, బాలింతలకు మధ్యాహ్నం సమయంలో పాఠశాలలో పోషక విలువలతో కూడిన భోజనం వండి పెట్టేవారన్నారు. ఈ నెల నుంచి ఒక్కొక్కరికి మూడు కిలోల బియ్యం, ఒక కిలో పప్పు, అరకిలో నూనె, ఐదు లీటర్ల పాలు, 25 కోడిగుడ్లతో వైఎస్సార్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ ద్వారా లబ్దిదారుల ఫోటోలు తీసుకుని వారికి టిహెచ్‌ఆర్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు మాట్లాడుతూ గర్బిణీలు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అప్పుడే బిడ్డలు ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో ఎ.వి.వి.ప్రసాద్, సాయిపేట పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు, ఎఎన్‌యం, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, బాలింతలు, గర్బవతులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో అందరికి సంక్షేమఫలాలు

**జలదంకి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రంలో అద్భుతమని అర్హులైన ప్రతివక్కరికి సంక్షేమ అందించిన ఘనత మన సి.ఎంకే దక్కుతుందని వై.సి.పి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు. జలదంకి మండలం కమ్మవారిపాళెంలో మంగళవారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్ర



మం నిర్వహించారు. ఈసందర్బంగ గ్రామానికి వచ్చేసిన ఆయనకు సర్పంచ్ తమ్మినేని సతీష్‌బాబు ఆధ్వర్యంలో ఘనస్వాగతం లబించింది. అనంతరం కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పదకాల బ్రోచర్లను అందజేశారు. ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమపదకాలనుగూర్చి వివరించారు. ప్రజల సమస్యలను గూర్చి అడిగితెలుసుకున్నారు .ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు మన సి.ఎం వాగ్దానాలన్నింటిని నెరవేర్చి మిగతా రాష్టాలకు ఆదర్శం నిలిచారని అన్నారు. జగనన్న చేపట్టే ప్రతి కార్యక్రమం అద్భుతమని కొనియాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో 11రకాల సర్టిఫికేట్లు అందజేయడం సంచలనంగా అభివర్ణించాడు, గడప, గడపకు కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులను ప్రజలవద్దకు పంపించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలుతీసుకోవడం ఎపుడైనా జరిగిందా అనిప్రశ్నించాడు. కాబట్టి ఇంతటి ఆదర్శ ముఖ్యమంత్రిని తరిగి గెలిపించుకోవలసిన భాద్యత అందరిపై వుందని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన స్తానిక ఆర్.బి.కె కేంద్రంలో గర్బిణీస్రీలకు వై.ఎస్.ఆర్ కిట్లను అందజేశారు. అలాగే బి.సి కాలనీలో జాతిపిత మహాత్మాగాంది విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ప్రాదమిక పాఠశాలను సందర్శించి మద్యాహ్నభోజన పదకఅమలును పరిశీలించాడు. విద్యార్ధులకు మెను ప్రకారం ఆహారం అందిస్తున్నారాలేదా, రుచికర ఆహారంపై నేరుగ పిల్లల్ని అడిగితెలుసు కోవడమే కాకుండా స్వయంగ ఆయన వారితో బోంచేయడం విశేషంతిండి రుచికరంగ వుందని కితాబిచ్చాడు. సర్కారు బడులు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగ సకలసౌకర్యాలతోపాటు నాణ్యమైన విద్యను అందించడం జగనన్న ఏలుబిలోనేనని కితాబిచ్చాడు. ఈకార్యక్రమంలో కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు చేవూరి జనార్ధనరెడ్డి, జట్.పి.టి.సి మేదరమెట్ల శివలీలమ్మ, వై.సి.పి ప్రచారవిభాగం జిల్లా అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, జలదంకి సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి గుర్రం జగ్గయ్యానాయుడు, యువనేత దనూష్, నేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్.వి శేషారెడ్డి, కొర్సిపాటి రామిరెడ్డి, వేలమూరి శ్రీధర్‌రెడ్డి, వంటేరు గోవర్దన్‌రెడ్డి, వట్టికాళ బాలయ్య, చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, దాకా గోపాల్‌రెడ్డి వంటేరు అక్కీనరసారెడ్డి, తదితరులతోపాటు ఎం.డి.ఒ శ్రీధర్, సి.డి.పి.ఒ పద్మజాకుమారి, అన్నిశాఖల అధికారులు పొల్గొన్నారు.

## శామీరపాలెం వీఆర్వోకు నోటీసు

**వలేటివారిపాలెం ఆగష్టు 2, ప్రభాతవార్త** మండలంలోని శామీరపాలెం వీఆర్వోగా పనిచేస్తున్న బి.మల్లేశ్వరికి కందుకూరు సబ్ కలెక్టర్ నోటీసు జారీచేశారు. షేక్ హుస్సేన్ అనే వ్యక్తి నుంచి పొలంను రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయిస్తానని రూ.35వేలు అక్రమంగా డిమాండ్ చేసిందని సబ్‌కలెక్టర్‌కి పిర్యాదు చేశారు. ఈ విషయమై 3రోజుల్లో తగిన వివరణ ఇవ్వాలని కోరుతూ ఆమె నోటీసు జారీచేశారు. సకాలంలో తగిన వివరణ రాకపోతే తగిన చర్యలు తీసుకోనున్నట్లు నోటీసులో పేర్కొనారు.

## సెప్టెంబర్ 8న మెగా జాబ్‌మేళా

**సైదాపురం ఆగష్టు 2 ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగులు ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యతగా సెప్టెంబర్ 8 వెంకటగిరిలో మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని వెంకటగిరి నియోజకవర్గ సయన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. సైదాపురంలో ఆయన



విలేఖర్ల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటు వారికి అండగా ఉంటానని తెలిపారు. నిరుద్యోగులకు ఏవిధంగా సాయం చేయాలని ఆలోచించి సెప్టెంబర్ 8న మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. నాయకుల ద్వారా వాలింటరీల ద్వారా తెలియపరచాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఆయన వెంట మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్, జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, గ్రామ సర్పంచ్ వెందోటి శారతమ్మ, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, ఉపసర్పంచ్ బులిగర్ల శివకుమార్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌బాబు, తదితరులున్నారు.

## జగన్ మాయమాటలు ప్రజలు నమ్మరు- పోలంరెడ్డి

**ఇందుకూరుపేట, ఆగష్టు 2, ప్రభాతవార్త** : మండలంలోని మైపాడు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు వీరేంద్రచౌదరి ఆధ్వర్యంలో బుధవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి చెప్పిన మాయమా



టలకు రాష్ట్రంలోని నా అక్క చెల్లెళ్లు, తల్లులు నమ్మి మోసపోయారని తెలియజేశారు. ప్రతి బిడ్డకు అమ్మ ఒడి ఇస్తా అని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు అక్క బిడ్డకే ఇవ్వడమే కాకుండా రెండు వేలు తగ్గించి రూ.2వేలు తగ్గించి రూ.13వేలు ఇస్తాన్నాడని, అది కూడా నేడు రావడం లేదని, కొంత మందికి రూ.9వేలు, రూ.5వేలు వేసి మోసం చేస్తున్న మోసగాడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన తెలిపారు. అందుకే చంద్రబాబు నాయుడు మరింత సంక్షేమాన్ని మహిళలకు అందించడం కోసం మహాశక్తి కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్లు, తల్లికి వందనం, ప్రతి ఇంటికి ఉచిత మంచి నీటి పథకం ఇలా అసలైన సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తారని తెలిపారని మహాశక్తి కార్యక్రమం చేకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మహాశక్తి చైతన్య యాత్ర కమిటీ సభ్యులు ఇందుకూరుపేట మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి

**ఆత్మకూరు, ఆగస్ట్ 2ప్రభాతవార్త:** నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో బుధ వారం ఆత్మకూరు మండల బి.చిరువెళ్ళకు చెందిన రావూరు శ్రీనివాసులురెడ్డి కుమార్తె రావూరు రమ్యకు సిఎం నిధి ద్వారా మంజూరైన 5.30 లక్షల రూపాయల ఎల్‌ఒసి



పత్రాన్ని అందజేశారు. ఈసం దర్బంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైద్యరంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని , 108,104 వాహనాల సంఖ్యను పెంచి ప్రజలందరికీ అందుబాటులోకి వైద్య వచ్చేలా చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పిహెచ్‌సిలతోపాటు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు , ఫ్యామిలీ ఫిజీషియన్ వంటి వాటిని అమలు చేస్తూ ప్రజలకు వైద్యసేవలు మరింత విస్తృతంగా అందచేస్తున్నారన్నారు. అనంతరం సిఎం సహాయనిధి చెక్కును అందుకున్న బాధితులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## వైఎస్ఆర్ టెక్ హోమ్ రేషన్ పంపిణి కార్యక్రమం



**కొడవలూరు ఆగష్టు2 ప్రభాత వార్త:** రాష్ట్ర వాప్తంగా ప్రతిష్టా త్మకంగా ప్రారంభించిన కొడవ లూ రు మండలం, యల్లాయ పాలెం గ్రామ పంచాయితీ నందు బుధ వారం యల్లాయపాలెం అంగన్ వాడి కేంద్ర నందు ఐసిడీఎస్ సూ పర్‌వైజర్ వి. పద్మావతి వైఎస్ఆర్ టెక్ హోమ్ రేషన్ పంపిణి కా ర్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యల్లాయపాలెం పిహెచ్‌ఎస్ డాక్టర్ పి. లత పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మా ట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ స్కీం కింద గర్భిణి, బాలింతలకు సంపూర్ణ పోషణ రేషన్ అందించేలా చూడాలని అంగన్‌వాడి కార్యకర్తలకు తెలిపారు, అంతేకాకుండా గ్రామంలో ఆరోగ్యం, పారి శుధ్యం, పాటు గర్భిణి స్త్రీలకు, భాలింతలకు మరియు పిల్లకు పౌష్టికాహారం ఉండేలా చర్యలు తీసుకోవాలని లెతిపారు, పిల్లల ఎదుగుదల, పౌష్టికాహారం టీకాల అవగాహన ఉండాలిన అంగన్‌వాడి కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్‌వైజర్ వి. పద్మావతి మహిళా పోలీసు బి. మేరి హెప్సిబా, హెచ్.వి. మేరి ఎల్జిబెత్, ఎఎన్ఎం సుకన్యా, శ్రీలత, నూర్జహాన్, నరహరి, ఎస్‌కె. మాబాష, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గోనారు.

## గ్రంథాలయ సంస్థకు రూ.36 కోట్ల బకాయిలు

**కోవూరు, ఆగష్టు 2 ప్రభాతవార్త :** జిల్లా గ్రంథాలయ సంస్థకు జిల్లాలోని కార్పొరేషన్, మున్సి పాలిటీలు, పంచాయతీల ద్వారా రూ. 36 కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా అన్నారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి



శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన పాత కలప వేలంపాటలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ నుంచే 29.6 కోట్ల మేర గ్రంథాలయ సంస్థకు సెస్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. అదేవిధంగా కావలి మున్సిపాలిటీ నుంచి 89 లక్షలు, గూడూరు మున్సిపాలిటీ నుంచి 97 లక్షలు, వెంక టగిరి మున్సిపాలిటీ నుంచి 64 లక్షలు సెస్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం నెల్లూరులోని ప్రధాన గ్రంథాలయంలో 3.5 కోట్ల మేర నూతన గ్రంథాలయ పనులు శరవేగంగా జరుగుతుందన్నారు. అదేవిధంగా 35 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణ పనులు, జలదంకిలో 28.5 లక్షలు, కుల్లూరులో 15.5 లక్షలు , ఉదయగిరిలో 35 లక్షలతో నూతన భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో మొత్తం 61 శాఖా గ్రంథాలయాలు ఉండగా.. రెండు గ్రామీణ గ్రంథాలయాలు వేనాడు, ఇస్కపల్లి గ్రామాల్లో ఉన్నాయన్నారు. సెస్ బకాయిలు వస్తే నూతన భవన నిర్మాణ పనులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి , తదితరులు ఉన్నారు.

- పాతకలపకు బహిరంగ వేలం కోవూరులోని శాఖా గ్రంథాలయంలో ఉన్న పాత కలపను బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహించగా ఈ వేలంపాటలో 6 మంది పాల్గొన్నారు. ఈ పాత కలపను ఈ వేలంపాటలో దేవరం సాయియశ్వంత్‌రెడ్డి రూ. 10 వేలకు కైవసం చేసుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా పర్యవేక్షణలో ఈ వేలంపాట కొనసాగింది.

## ఉప్పాల నరసింహారావు జ్ఞాపకార్ధం బెంచీలు ఏర్పాటు

**కావలి రూరల్, ఆగష్టు 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీ గుమ్మడిబొందల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పాల నరసింహారావు జ్ఞాపకార్ధంగా గుమ్మడిబొందల యూత్ ఏడు బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకులతో కలిసి బెంచిలను పరిశీలించి వారిని అభినందించారు. ఉప్పాల నరసింహారావు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. గుమ్మడిబొందల యూత్ బెంచీలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా వుందని రాబోవు రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తుళ్ళూరు మల్లికార్జున, దాసరి శ్రీనివాసులు, తుళ్ళూరు సుధాకర్, తుళ్ళూరు రామకృష్ణ, పేరం రవిబాబు, ఉప్పాల మాలకొండయ్య, ఉప్పాల రామారావు, అచ్చయ్య, తుళ్ళూరు భాస్కర్, తుళ్ళూరు ఆది, ఉప్పాల తిరుపతిరావు, ఉప్పాల నరసింహం, తుళ్ళూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి వాఖ్యలను ఖండిస్తూ "ఆంబోతు"తో జనసేన నాయకుల నిరసన

**నెల్లూరు, ఆగస్టు2 ప్రభాతవార్త-విద్య** జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై రాష్ట్ర మంత్రి అంబట్టి రాంబాబు చేసిన వాఖ్యలను ఖ ండిస్తూ బుధవారం జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ ఆధ్వర్యంలో నగరంలోని స్ధానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ఆంబోతుకు మంత్రి పేరును ఉంచి రోడ్డుపై ఊరేగిస్తూ నిరనసన తెలిపారు. అనంతరం రాస్తారోక్కో



నిర్వహించారు. ఈ సందర్భంగా గును కుల మాట్లాడుతు తమ అధినేత పవ న్‌కళ్యాణ్ నటించిన బ్రో చిత్రంలో ఓ తాగుబోతు , తిరుగుబోతు క్యారెక్టర్ ఉంటుందని, అయితే నేడు రాష్ట్ర మంత్రి ఆ సినిమాలోని క్యారెక్టర్ తానేనని విలేకరుల సమావేశం పెట్టి మరి ప్రకటించటం హస్యాస్ప దమన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన నాటినుండి అసలు మంత్రులు ఉన్నారా, ఏఏశాఖలకు ఏ మంత్రులో కూడా ప్రజలకు తెలియటం లేదన్నారు. గతంలో ఏశాఖమంత్రి ఆశాఖ అభివృద్ధి గురించి విలేకరుల సమావేశం పెట్టి అభివృద్ధిపై ప్రజలకు తెలిపేవారని, ప్రస్తుతం సిగ్గులేని ఈ వైకాపా మంత్రులు ఇతర రాజకీయ పార్టీల నాయకులను తిట్టేందుకు, ముఖ్యమంత్రి జగన్‌దృషిలో పడేందుకు బూతులు మాట్లాడేందుకు సామావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. వైకాపా అధికారంలోకి విచ్చన తరువాత నీతిమాలిన రాజకీయాలు, గతి తప్పిన విధానాలు చలరేగుతున్నాయన్నారు. బ్రోసిమాలో తమ అధినేత కేవలం నటించారు అంతేకానీ ఆ చిత్రానికి నిర్మాత కాదని గుర్తుచేశారు. సినిమాలో క్యారెక్టర్స్ నచ్చకపోతే తీసిన దర్శకులు, నిర్మించిన నిర్మాత బాధ్యులుగానీ నటించిన వారికి అందులో ఎటువంటి బాధ్యతా ఉండదన్న కనీస జ్ఞానం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రులు బుద్ది తెచ్చుకుని వ్యక్తిగత వివర్శలు మానాలని లేకుండే తాము నూతనంగా ఓ సినిమాను నిర్మిస్తామన్నారు. శ్యాంబాబు విత్ లపాకీ పేరుతో ఇప్పటికే పేరును రిజిస్టర్ చేసామన్నారు. ఇందులో కూడా ఓ రాజకీయ కామాందుడు చేసిన అకృత్యాలు, రాసలీలు గురించి ఉంటుందన్నారు . అలాగే కధాంశాన్ని బట్టి మిత్రులు మరిన్ని పేర్లను కూడా తమకు సూచించమచ్చన్నారు. ఏది మంచి టైటిల్ అయితే ఆపేరును సినిమాకు పెట్టడం జరుగుతుందని సూచించారు. ఇప్పటికైనా అంబట్టి సిగ్గుతెచ్చుకోవాలని , లేకుంటే తమ చర్యలకు అంతు టుండ దని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, పెన్నా జిల్లాల వీర మహిళా రేణుక, హైమా, జిల్లా కార్యదర్శి ప్రశాం త్‌గౌడ్, నాయకులు బన్నీ, సాయి, శ్రీను, వర్షన్, షారు, ఖాసిఫ్, రుషి, షాజహాన్, మౌనేష్, కేశవ, శరవణ, హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడులో వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం

**ఉలవపాడు, ఆగస్టు2, ప్రభాతవార్త** వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు జనరల్ స్కూల్ నందు బుధవారం డాక్టర్ బి.మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 60సంవత్సరాలు దాటిన వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 182మందికి కంటి పరీక్షలు



నిర్వహించారు. 178మందికి కళ్ళ అద్దాలు, నలుగురికి కంటి శస్త్ర చికిత్స అవ సరమని తెలిపారు. కంటి అద్దాలను నెలలోపు సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దివ్యత, ఆరోగ్య కార్యకర్తలు పద్మ, అల్తాఫ్, ఆశా కార్యకర్తలు సునీల్, జయ మ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## ఆత్మఆద్వర్యంలో రైతులకు అవగాహన

**సీతారామపురం ఆగష్టు 2 ప్రభాతవార్త** సీతారామపురం బిట్-2 రైతు భరోసా కేంద్రం నందు ఆత్మ ఆద్వర్యంలో మండలంలోని పలువురు రైతులకు వ్యవసాయ శిక్షణా కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యవసాయ పరిశోదన కేంద్ర శాస్త్రవేత్త టి .మదుసూదన్ మాట్లాడుతు ఎడగారు మరియు, ఖరీ కొత్త వరి వంగడాల గురించి రైతులకు వివరించారు.



చీడపీడల నివారణ, వరి వంగడాల గురించి తెలియజేశారు. టమోటా, బంతి పొలాలనుపరిశీలించి రైతులకు పలు సూచనలు సూచనలు చేశారు. భూసార పరీక్షలఅవశ్యకత గురించి రైతు లకు వివరించారు. ఈకార్యక్రమంలో జి.లక్ష్మీమాదవి, ఎఇఒ నారాయణ, ఇఒఎలు ,రైతులు పాల్గొన్నారు.

## మణిపూర్, హర్యానాలో జరుగుతున్న అరాచకాలపై సిపియం నిరసన

**కావలి, ఆగష్టు 2 ప్రభాతవార్త** మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరుగుతున్న మతవిద్వాంసాలకు నిరసనగా కావలి పట్టణ 38వ వార్డు చెరువుకట్ట గిరిజన కాలనీలో సిపియం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహిళలు నల్లబ్యాడ్జిలతో నిరసన



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాటాడుతూ ఇటీవల కాలంలో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతూ మతాల, కులాల మధ్య చిచ్చుపెడుతూ అరాచకాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలు, వెనుకబడిన కులాలపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. అందుకు నిదర్శనం మణిపూర్, హర్యానాలో జరుగుతున్న మత ఘర్షణలేనన్నారు. మణిపూర్‌లో బలమైన మైత్రిలకు అక్కడి బిజెపి ప్రభుత్వం, కొన్ని మత సంస్థలు బలపరుస్తూ కుకి ఎస్టీ గిరిజనులపై దాడులు చేయిస్తూ చర్చిలను ధ్వంసం చేయిస్తున్నారన్నారు. హర్యానాలో కూడా మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అక్కడ మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఇద్దరు భద్రతా సిబ్బందితో పాటు ఐదు మంది చనిపోవడం జరిగిందన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రధానమంత్రి కాపాడటంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. మత విద్వంసకాండలను సిపియం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇంత జరుగుతున్నా అధికారంలో వున్న వైసిపి, ప్రతిపక్షంలో వున్న టిడిపిలు నోరువిప్పకుండా ప్రధానికి భజన చేస్తున్నాయని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు భోగిశెట్టి కిష్టయ్య, పి.సుబ్రమణ్యం, మేడ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలే టిడిపికి బలం



కందుకూరు, ఆగస్టు2, ప్రభాతవార్త రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోలో భాగంగా మహిళల కోసం మహాశక్తి అనే పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. మహాశక్తి పథకం ద్వారా కందుకూరు నియోజకవర్గ పార్టీ మహిళల ఆధ్వర్యంలో 40రోజులపాటునియోజకవర్గంలోని ప్రాంతాల్లో తిరిగి మహాశక్తి పథకం ద్వారా మహిళలకు చేకూరే లబ్ధిని వివరించారని పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా కందుకూరు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలకు ఆస్తిలో సమానవాటా హక్కు కల్పించిందని, అలాగే డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలని ఆర్ధికంగా ఆదుకునేందుకు కృషి చేసిందని తెలిపారు. గత టిడిపి అధికారంలో రాజకీయంగా మహిళలకు అనేక అవకాశాలు కల్పించిందని, మహాశక్తి పథకంలోని 4అంశాలు ద్వారా మహిళలకు ప్రయోజనాలను కోరారు. అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ టిడిపి హయాంలో మహిళల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆనాటి నందమూరి తారక రామారావు నుండి ఈనాటి చంద్రబాబునాయుడు వరకు మహిళా సాధికారతకు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మహాశక్తి పథకం ప్రచార పత్రాన్ని విడుదల చేసిన అనంతరం మహాశక్తి ప్రచార రధాన్ని జెండా ఊపి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిసి సెల్ కార్యవర్గ కార్యదర్శి చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్.రఫీ, గోచిపాతల మోషే, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, గుడ్లూరు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, వలేటివారిపాలెం మండల మహిళా అధ్యక్షురాలు గురజాల అంతోనమ్మ, సర్పంచ్‌లు దార్ల కోటేశ్వరమ్మ, కూరపాటి మాధవి, ఇతర మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,ఆగస్టు2 ప్రభాతవార్త-విద్య** ఉమ్మడి నెల్లూరుజిల్లా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖ ర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడిజిల్లాలోని నేతలు, నాయ కులు అందరూ ఎమ్మెల్సీకి మద్దతు తెల పాలని ఉతర్వుల్లో పేర్కొన్నారు. కాగా ఇటీవల వైకాపా పార్టీ తరపున ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడి, చరిత్రను తిరగరాస్తూ ప్రత్యర్ధులను మట్టి కరిపించి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధిం చారు. అలాగ గెలుపొందిన నాటి నుండి తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ ఇటు ప్రభుత్వ పెద్దలతోనూ, అటూ ప్రజలు, ఉపాద్యాయుల్లోనూ మం చి గుర్తింపు, ఆదరణను సంపాదిం చుకున్నారు. ప్రస్తుతం ఆయనకు వెంకటగిరి నియోజకవర్గ పరిశీల కులుగా ఎంపిక చేయటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







## ఏరోధాన్ 5.0లో నింగికి ఎగిసిన గీతాంజలి విద్యార్థిని ప్రతిభ



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త** : ప్రముఖ యురోపియన్ విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ నిర్వహించిన ఏరోధాన్ 5.0లో కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఆర్. శ్రావణి 11 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అర్హత సాధించి తన సత్తా చాటుకుంది. ఈ మేరకు బుధ వారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మా ట్లాడుతూ భారతదేశంలో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి సాంకేతిక సంస్థలైన ఐఐటీ , ఎన్ఐటీలకు ధీటుగా ఉన్నత సాంకేతిక విద్యాప్రమాణాలను నెలకొల్పుతూ తమ కళాశాల ముందుకు సాగుతుందన్నారు. ప్రధా నంగా మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ విజయపథంలో దూసుకుపోతున్న తమ కళాశాల నుంచి విద్యార్థి ఆర్. శ్రావణి ఎయిర్ బస్‌లో ఉద్యోగానికి ఎంపిక కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. మెట్రో నగరాల్లో చదివితేనే అద్భుతమైన ఉద్యోగాలు లభిస్తాయనేది కేవలం అపోహ మాత్రమే అన్నారు. తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రత్యేక ప్లేస్ మెంట్ సెల్ ద్వారా ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన శిక్షణ ఇచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నా మన్నారు. కళాశాల ప్లేస్‌మెంట్ విభాగ డైరెక్టర్ వై. దినకర్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థిని రెండవసారి 11 లక్షల వార్షిక వేతనంతో ఎయిర్ బస్ సంస్థలో ఉద్యోగానికి ఎంపిక కావడం హర్షణీయం అన్నారు. ప్రస్తుతం తమ కళాశాల నుంచి విదేశీ ఉన్నత విద్యావిభాగం ద్వారా ముగ్గురు విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాకు వెళ్లారన్నారు. మరో ముగ్గురు విద్యార్థులు వ్యవస్థాపక రంగంలో స్థిరపడి నూతన ఒర వడిని సృష్టించారన్నారు. అంకితభావం, ధృడమైన పట్టుదల, ప్రణాళికాబద్ధమైన కృషి చేసినప్పుడే గొప్ప విజయాలు కైవసం చేసుకోవచ్చని తమ విద్యార్థిని నిరూపించిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల డీన్ , కళాశాల కార్యదర్శి ఎం. సుధాకర్‌రెడ్డిలు ఆ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్‌వాడీల బలోపేతంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు పంచాయ తీలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను బా లింతలకు, గర్భవతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం తినేవారని, అయితే ఆశించిన మేర మంది కేంద్రాలకు రాకపోవడంతో దానిని గుర్తించిన ముఖ్యమంత్రి గర్భవతులు, బాలింతలు ఇళ్లకే ఈ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. .పేదరికంతో గర్భవతులు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నారు. వారికి పుట్టిన బిడ్డలు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని గుర్తించి ప్రభుత్వం తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని నిర్ణయించిందన్నారు. ఈమేరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ కిట్లలో కిలో రాగిపిండి, కిలో అటుకులు, 250 గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో జొన్నపిండి, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల వెండి కర్జూరం, 5 లీటర్ల పాలు, అరకిలో నూనె, 3 కిలోల పోర్టిఫైడ్ రైస్, 25 కోడిగుడ్లతో కూడిన కిట్టును ప్రతి నెల నేరుగా బాలింతలకు, గర్భవతులకు, అందిస్తుందన్నారు. కోవూరు ఏ ఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గతంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటువంటి నాణ్యమైన వస్తువులను అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు సీడీపీవో జ్యోత్స్న మాట్లాడుతూ . చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన గర్భవతులు, బాలింతల్లో రోగనిరోధక శక్తి ఘననీయంగా పెరుగు తుం దన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల్లో బలవర్ధకమైన పోషకాహారాలు ఉన్నా యన్నారు. ఇంకా ఈ కార్యమంలో ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీడీవో శ్రీహ రి,, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్ పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్‌లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, పలు సూచనలు చేశారు. అనంతరం గర్భవతులకు బాలింతలకు కిట్లు పంపిణీ చేసి తక్కువ ఖర్చుతో ఐసీడీఎస్ ద్వారా చేపట్టిన స్టాల్‌ను ప్రజాప్ర తినిధులు, అధికారులు ప్రారంభించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్లో, వైసీపీ నేతలు సుబ్బారెడ్డి, రమేష్, వాసంతి, వంశీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## విశ్వనాధరావుపేట 2వ సచివాలయాన్ని తనిఖీ చేసిన కావలి ఆర్డీవో



**బిట్రగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట 2వ సచివాలయాన్ని బుధవారం కావలి ఆర్డీవో శీనానాయక్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సచివాలయ పరిధిలో చిన్న పిల్లలు ఎంత మంది చదువుతున్నారు, ఎంతమంది చదువుకోవడం లేదు అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంకు సంబంధించి ఏమైనా సర్టిఫికేట్లు పెండింగ్‌లో వున్నాయా అని పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంట తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు వున్నారు.

## పొట్లపూడి నుంచి టీడీపీలోకి పలువురి చేరిక

**తోటపల్లిగూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త** మండలంలోని పొట్లపూడి గ్రామం నుంచి బుధవారం స్థానిక నేత కనుమూరు ప్రతాప్‌రెడ్డి ప్రముఖ న్యాయవాది ఈదురు భాస్కరయ్య నేతృ త్వంలో గ్రామంలో గతంలో సీపీఎం భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన పలువురు అల్లీపురంలోని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేశా రు. మాజీ మంత్రి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పొట్లపూడి గ్రామం నుంచి మహిళలు ఆటోలలో తరలివచ్చిన టీ డీపీ జిందాబాద్ సోమిరెడ్డి నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినా దాలు చేశారు. మాజీ మంత్రి ఇంట నూతన సందడి నెలకొంది. మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ ప్ర ధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి పార్లమెంటు కమిటీ కార్యదర్శి కోణతం రఘుబాబు, వీరబోయిన గంగాధర్, బైనబోయిన శ్రీని వాసులు, చింతా సీతారామయ్య, ఆవుల మునిరత్నం, పామంజి వాసు, కంజి సాయిరాం భక్తాని రామాంజనేయులు, కొమారి శ్రీనివాసులు, మాగుంట రమణారెడ్డి ఊటుకూరి శ్రీనివాసులు, ఊటుకూరి అవినాష్, ఇసుకపాలెం సర్పంచ్ ఇంగిరాల చైతన్య కుమార్, చింతోపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగలో వైద్య సిబ్బంది సేవలు అమోఘం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఐదు రోజుల పాటు జరిగిన రొట్టెల పండుగలో జిల్లా వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖల వైద్యులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారు. లక్షలాదిగా తరలివచ్చిన వివిధ ప్రాంతాల భక్తులకు నిరంతరం అందుబాటులో ఉండి వైద్యసేవలు అం దించారు. ఈ రొట్టెల పండుగలో సుమారు 200 మంది వైద్య సిబ్బంది ఐదు రోజుల పాటు నిర్వి రామంగా పని చేసి అందించి సుమారు 10వేల మంది భక్తులకు విశేష వైద్యసేవలు అందించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మూడు షిఫ్టుల్లో సుమారు 200 మంది వైద్యులు, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు. ఐదు రోజుల పాటు జరిగిన రొట్టెల పండుగలో బీపీ, షుగర్ పరీక్షలు, జ్వరం, చిన్నపాటి నొప్పులు, ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించి సుమారు 5వేలకు పైగా భక్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ సురేంద్రబాబు, బ్రహ్మారెడ్డి, షఫివుల్లా, సుబ్బారావు, రమేష్, ప్రసాద్, శేషయ్య, కిరణ్, చంద్రశేఖర్ తదిత`రులు సేవలందించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేదం, హోమియోపతి వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో ఐదు రోజుల పాటు సుమారు 5వేలకు పైగా భక్తులకు వివిధ రకాల ఆయుర్వేద, హోమియో మందులను అందించారు. ప్రధానంగా గ్యాస్ట్రిక్ ట్రబుల్, షుగర్‌కు సంబంధించి ఎక్కువ మంది భక్తులకు మందులు అంద జేశారు. డాక్టర్ గోవింద్, గంగాధర్ పర్యవేక్షణలో డాక్టర్లు జకీరుద్దీన్, పర్వీ న్‌బాబు, అబ్దుల్ రజాక్, కోమలి, జ్ఞానప్రసూన, సరళ, సుభాషిణి తదితర వైద్యులు, సిబ్బంది సేవలం దించారు.

## కౌశల్ వికాస్ యోజన వివరాలు కోరిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, ఆగస్టు 2, ప్రభాతవార్త** ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన వివరాలు తెలియజేయా ల్సిందిగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సంబంధిత శాఖ మంత్రిని కోరారు. 1.0, 2.0 కింద ఏర్పరచుకున్న లక్ష్యాలు తద్వారా సాధించిన విజయాలు సంవత్సరాలు, ప్రాంతాల వారీగా తెలియజేయాలని కోరారు. అదే విధంగా 3.0ని నిర్దేశించబడిన లక్ష్యాల వివరాలు కోరారు. శిక్షణ, ఆర్థిక సహాయం పొందిన అభ్యర్థుల వివరాలు, రాష్ట్రాలవారీగా, తమ సొంత సంస్థలను ప్రారంభించడానికి పలు మంత్రిత్వ శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రోజ్‌గార్ మేళాలు, యువ సంపర్క్, పరిశ్రమతో సహకారం, ప్లేస్‌మెంట్ పొందిన నైపుణ్యం కలిగిన కార్మికుల వివరాలు తెలుపమని ప్రశ్నించారు. స్పందించినకేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్(ఎస్ఐఎం) యువతను పలు అవకాశాలకు సిద్ధం చేయడం కోసం స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అఫన స్కిలింగ్‌ని లక్ష్యంగా చేసుకుందని తెలిపారు. ప్రపంచ స్థాయి 10వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ వైపు వెళ్తున్నందున స్కిల్‌యువత ప్రతిభను చేసుకుందన్నారు. ఇందుకోసం స్కిల్ డవలప్‌మెంట్ అండ్ ఎం టర్ ప్రెన్యూషిప్ మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి కౌశల్‌ను 2015లో ప్రారంభించిందని తెలిపారు. యువతకు స్వల్ప కాలిక నైపుణ్య శిక్షణను అందించడం ద్వారా 19.86 లక్షల మంది అభ్యర్థులు శిక్షణ పొందారన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడి ఉన్నాయన్నారు. 2021లో ప్రారంభించిన 3.0 ద్వారా దేశవ్యాప్తంగా 8లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు చేసిన ఆధారిత పథకమని రాష్ట్రాల వారీగా లక్ష్యాన్ని కేటాయించలేదని తెలిపారు. శిక్షణ పొందిన అభ్య ర్థులకు అవకాశాలు కల్పించడానికి పలు పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ప్రైవేటు రంగంలో నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా నిర్వహించిన రోజ్‌గార్ మేళాల్లో 7 లక్షల మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 2.70లక్షల మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు అయ్యారని తెలియజేశారు.

## మహిళశక్తిలో పెరిగిన ధరలను వివరించండి



**నెల్లూరు ఆగస్టు 2, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ పార్టీ, జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర ధరలను చంద్రబాబునాయుడు ప్రారంభించిన మహాశక్తి చైతన్య రథయాత్రలో వివరించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వివరించారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పొట్టేపాళెం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సీఎం అయితే 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. తల్లికి వందనం ద్వారా ప్రతి కుటుంబంలో చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి రూ.15వేలు ఆ ఇంటి యజమానురాలికి అందిస్తామన్నారు. దీపం పథకంతో ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడమేకాక, ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యాన్ని టీడీపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సభలో పనబాక భూలక్ష్మి, వనజారెడ్డి, అబిదాసుల్తానా, తోటా శోభారాణి, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇస్కపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**అల్లూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేసి పథకాల అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు ప్రతాప్‌కుమార్‌రెడ్డికి హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ నవరత్న పథకాల ద్వారా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి వుండే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. వాలెంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందజేసే ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, పాండురంగారెడ్డి, భక్తవత్సలరెడ్డి, బీద రమేష్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ రంజిత్‌కుమార్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య



**కావలి రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త** అఖిల భారతావని సగర్వంగా ఆవిష్కరించుకునే మువ్వెన్నెల జాతీయ పతాక రూపశిల్పి, దేశం గర్వించదగిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని ప్రముఖ సర్జన్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. పింగళి వెంకయ్య 147వ జయంతి సందర్భంగా స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బుధవారం కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పింగళి వెంకయ్య 1876 సంవత్సరం ఆగస్టు 2వ తేది కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద వున్న బట్లపెనమ్మ గ్రామంలో తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన జీవితాంతం గాంధేయవాదిగా కొనసాగారని తెలిపారు. 19 సంవత్సరాలకే ఆయన బ్రిటీష్ సైన్యంలో చేరారన్నారు. ఆ సమయంలో సైనికులు బ్రిటీష్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేయడం గమనించి ఆయన కలత చెందారన్నారు. వెంటనే ఆయన బ్రిటీష్ సైన్యంలో విరమించుకొని మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో అధ్యాపకులుగా చేరి భారతదేశానికి జాతీయ పతాకం కావాలనే ఆకాంక్షతో పతాక రూపకల్పనకు నడుంబిగించారన్నారు. ప్రేమను పంచు పదిమందికి పంచు అనే నినాదంతో జీవించారన్నారు. ఆయన ఆంధ్రుడు కావడం మనందరికి గర్వకారణమన్నారు. 1963 సంవత్సరం జులై 7వ తేది ఆయన కన్నుమూశారన్నారు. గత కేంద్ర పట్టణాభిశాఖ మాత్యులు ముప్పవరపు వెంకయ్య నాయుడు విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి ఆయన పేరు పెట్టడం, ఆ ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం జరిగిందని తెలిపారు. ఆ మహనీయునికి భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మొగల్ సలీంబేగ్, రాయపాటి దిలీప్‌కుమార్, షేక్ ఖాదర్‌బీ, ప్రసాదరావు,గంగపట్నం సురేంద్ర, సోమిశెట్టి బ్రహ్మయ్య, మధుసూదన్‌రావు, జమీర్‌బాషా, అబ్దుల్ అలీం, రాజేశ్వరి, రఫీ అహ్మద్, వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనందరావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వస్త్ర ప్రపంచంలో రెండో ముంబాయిగా గణితికెక్కిన 'కావలి'



**కావలి, ఆగస్టు 2 ప్రభాతవార్త** వస్త్ర ప్రపంచంలో కావలి రెండో ముంబాయిగా గణితికెక్కిందని పలువురు నేతలు తెలిపారు. కావలి పట్టణంలోని జిడి కాంప్లెక్స్‌లో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన టిబిఆర్ ఫెవరేట్ షాషి ఫ్యామిలీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవ.జి.డి.డి.దివాకర్, కందుకూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత కందుకూరి వెంకట సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఐ.విజయభాస్కరరావు, ప్రముఖ హోమియో వైద్యులు, వాస్తు ప్రముఖులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వింతా కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. అన్ని రకాల వస్త్రాలకు కావలి పెట్టింది పేరన్నారు. పలు వస్త్ర మార్కెట్లతో పాటు ఇలాంటి షాపింగ్ మాల్స్ కావలి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కావలి చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు వస్త్రాల కొనుగోలు కోసం ఎక్కడికి పోవాల్సిన అవసరం లేకుండా కావలిలో అన్ని రకాలు లభిస్తాయన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. షాపు యజమానులు భాస్కర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి,వంశీరెడ్డిలు అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, దొడ్ల సదాశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన పిఎసిఎస్ చైర్మెన్లు



**ఆత్మకూరు, ఆగస్ట్2ప్రభాతవార్త:** ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మెన్‌గా ఎంపికైన సానా వేణుగోపాల్‌రెడ్డి, బట్టేపాడు పిఎసిఎస్ చైర్మెన్‌గా ఎంపికైన బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డిలు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని బుధవారం నెల్లూరులో ని మేకపాటి కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని శాలువాలు , పూలమాలలతో సన్మానించారు. తమను చైర్మెన్లుగా ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి , నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి చైర్మెన్ పదవులు లభించిన సానా వేణుగోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయానికి పెద్దపీట వేశారని , రైతులందరికోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు.తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి రైతులందరికీ సేవలందించాలన్నారు. అనంతరం చైర్మెన్లు మాట్లాడుతూ తమ సొసైటీల తరపున రైతులకు అవసరమైన రుణాలు అందించడంతోపాటు వ్యవసాయ సామాగ్రిని అందజేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. రైతుల సలహాలు తీసుకొని సొసైటీలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సిఐ

**ఆత్మకూరు, ఆగస్ట్2ప్రభాతవార్త:** ఆత్మకూరు సర్కిల్‌కు నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన జి.వేణు బుధవారం స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరులోని వారి కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా సిఐ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రజలకు అవసరమైన సేవలందించాలన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ నాగేశ్వరరావ్ హఠాన్మరణం తో సంగం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవినాయక్ ఆత్మకూరు సర్కిల్‌కు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎసిబిలో సిఐగా విధులు నిర్వహిస్తున్న జి.వేణు ఆత్మకూరు సిఐగా బదిలీపై ఆత్మకూరుకు రావడంతో ఆయన ఎమ్మెల్యేను కలిశారు.